# భూస్వామ్య విధాన మనుగడ మరియు జాతీయ సంఘటన (నేషనల్ ఫ్రంట్) ప్రశ్నపై కామ్రేడ్ ఐదిత్ కు లేఖ

**(1953, ఫిబ్రవరి 16)** **J.V. స్టాలిన్**

## ఉపోద్ఘాతం

ఇండోనేసియా కమ్యూనిస్టు పార్టీ కార్యక్రమాన్ని తిరిగి వ్రాయడానికి సంబంధించి స్టాలిన్ మరియు ఐదిత్ ల మధ్య జరిగిన సుదీర్ఘమైన అభిప్రాయాల మార్పిడిలో భాగం ఈ లేఖ.

(1) 1949లో డచ్ వారు వదిలి వెళ్ళినతరువాత నెదర్లాండ్ యొక్క వలస కొనసాగేవిదంగా ఇండోనేషియా వలసహోదా కొనసాగటాన్ని స్టాలిన్ వివరించాడు. ఇండోనేషియా లోని భూస్వామ్య అవశేషాల లక్షణాలను స్టాలిన్ ఈ దిగువనిచ్చిన లేఖలో విశదీకరించాడు. ఈ పరిశీలనలు భారతదేశంతో సహా అర్థవలస మరియు పరాధీన సమకాలీన దేశాలకు ఉపయోగకరంగా ఉంటాయి. భూస్వామ్య అవశేషాలు/ అర్ధ భూస్వామ్య విధానం ఒక దేశంలో ఉనికిలో ఉండడాన్ని నొక్కిచెప్పడానికీ, భూస్వామ్య విధానం మొత్తంగానే ఇంకా ఉనికిలో ఉన్నదని చెప్పడానికీ మధ్య వ్యత్యాసాన్ని కొనసాగించవలసిన అవసరాన్ని స్టాలిన్ నొక్కిచెప్పాడు. భారతదేశంలోని చర్చలకు దీని ప్రాముఖ్యత ఉంది. కనీ భారత దేశం లోని భూస్వామ్య విధాన అవశేషాలలోని ప్రతి మార్పునూ ( 1793 శాశ్వతపరిష్కార చట్టంనూ, 1857 మొఘల్ భూస్వామ్యవిధాన ఓటమినీ, 1950 భూసంస్కరణలనూ)భూస్వామ్యవ్యవస్థ అవశేషాలు ముగిసినట్లుగానూ, గ్రామీణరంగంలో పెట్టుబడిదారీ విధానవిజయంగానూ సంస్కరణవాద

వామపక్షవాదులు అంచనావేసిన విషయాన్ని గమనంలోకితీసుకోవడం కూడా ముఖ్యం. 1950ల నాటి భూసంస్కరణలు, ధనవంతులైన పై 15% రైతులు, ఈ 15% పొందికలో (కూర్పులో) మార్పువచ్చినప్పటికీ సంస్కరణలముందు ఎంతస శాతం మొత్తంలో భూమిని కలిగి ఉన్నారో అంతేశాతం మొత్తంలో భూమిని కలిగిఉన్న పరిస్థితిని సంరక్షించినందున, ఆవిధంగా గ్రామీణప్రాంతాలలో భూస్వామ్యవిధానాలను సంరక్షించినందున, భూస్వామ్యవిధానంలో భూమిపై గుత్తాధిపత్యాన్ని గురించి స్టాలిన్ ఇచ్చిన వివరణకు, భారతదేశం విషయంలో ప్రత్యేక విలువవుంది. అదేవిధంగా గ్రామీణ సంబంధాలలో కౌలుద్వారా పెద్దమొత్తంలో భూస్వామికి వస్తురూపంలో కౌలును చెల్లిస్తున్న, కౌలును వెట్టిచాకిరి రూపంలో భూస్వామికిచెల్లిస్తున్న, అంతేకాక రైతు అప్పుల ఊబిలో కూరుకుపోయి బానిసత్వం అనుభవిస్తున్న అనుభవం, స్టాలిన్ వివరించినట్లు భారత దేశంలో ఉంది. వీటికి తోడూ భూస్వామ్యవిధానానికి ముందున్న కులవ్యవస్థ, అలాగే గిరిజన వ్యవస్థల అవశేషాలు విస్తృతంగా ఉనికిలో ఉండడంవలన భారతదేశం అదనంగా బాధపడుతున్నది. వర్తమాన భారతదేశంలో విస్తృతస్థాయిలో భూస్వామ్యవ్యవస్థ అవశేషాల మనుగడ యొక్క వాస్తవికతను స్టాలిన్ లేఖ నిర్ధారిస్తుంది.

విజయ్ సింగ్

**Reference: 1. revolutionarydemocracy.org/archive/cpindonesia.htm**

కా(మేడ్ D.N. ఐ దిత్ కు

1953, జనవరి 13వ తేదీన మీ లేఖను అందుకున్నాను. మన తదుపరిసమావేశం వరకు దీనిని ఆపి ఉంచడం సాధ్యమేనని నేను అనుకున్నందున, నేను మీకు జవాబు (ప్రత్యుత్తరం) ఇవ్వాలని అనుకోలేదు. మీసహచరులు సమాధానంకోసం ఎదురు చూస్తున్నారని నేను తరువాత తెలుసుకున్నాను. అందుచేత మన తదుపరి సమావేశంవరకూ ఆగకుండా మీకు జవాబు (ప్రత్యుత్తరం) ఇవ్వాలని నిర్ణయించుకున్నాను.

(1) రైతాంగ సమస్య.

రైతాంగ సమస్యపై మనమధ్య ఇంకేమాత్రమూ విభేదాలు లేవనేది స్వాగతించవలసిన విషయం. మనమధ్య విభేదాలు లేకపోవడమేకాదు మనమధ్య ఈ సమస్యపై అపార్థాలుకూడా ఉండకూడదని నేను అనుకుంటున్నాను. మీ లేఖలోని "రైతాంగం మధ్య మాపనిని, అంటే భూస్వామ్యవిదానాన్ని రద్దుచెయ్యడాన్ని మేము మాప్రధాన కర్తవ్యంగా స్వీకరిస్తాము" అనే ఒక భాగం నా మనస్సుకో ఉంది. అలా అనుకోవడం తప్పేఅయినప్పటికీ ఇండోనేషియాలో 100 శాతం పూర్తిగా భూస్వామ్యవిధానం ఇంకా ఉనికిలో ఉన్నదని ప్రజలు అనుకునే అవకాశం ఉన్నందున ఈ వాక్యం అపార్థానికి తావిచ్చేఅవకాశం ఉంది. 1917 అక్టోబరు విప్లవానికి ముందు రష్యాలోనూ, చైనాలో, ప్రజాతంత్ర దేశాలలో భూస్వామ్య విప్లవం ప్రారంభానికి ముందుగానీ 100శాతం భూస్వామ్యవిధానం లేనట్లే ఇండోనేషియాలో కూడా 100శాతం భూస్వామ్యవిధానం లేదనీ, ఉండలేదనీ మన మధ్య సంభాషణ సమయంలో నేను ఇప్పటికే మీకు చెప్పాను.

అప్పుడు ఆ దేశాలలో ఎంతమేరకు భూస్వామ్యవిధానం ఉనికిలో ఉన్నది మరియు ఇప్పుడు ఇండోనేషియాలో ఉనికిలో ఉన్నది అని అడగవచ్చు. అక్కడ 100శాతం భూస్వామ్యవిధానం లేదు కానీ ముఖ్యమైన అనేక భూస్వామ్య అవశేషాలు ఉన్నాయి. 1917లో భూస్వాములకు వ్యతిరేకంగా రైతాంగాన్ని పోరాటానికి సిద్ధం చేస్తున్నప్పుడు( చైతన్యవంతులను చేస్తున్నప్పుడు) రష్యాకమ్యూనిస్టులు భూస్వామ్యవిధాన అవశేషాలను గురించి మాట్లాడారు. "వ్యవసాయసంస్కరణలను" ముందుకు తీసుకువేలుతున్నప్పుడు కూడా వారు భూస్వామ్యవిధాన అవశేషాలను గురించి ప్రస్తావించారు. ఇండోనేషియాలో కూడా అదే జరుగుతున్నదని నేను అనుకుంటున్నాను. అందుచేత కార్యక్రమ ముసాయిదా తయారు చేసేటప్పుడు

భూస్వామ్యవిధాన నిర్మూలన సూత్రాన్ని మరింత ఖచ్చితమైనదిగా ఉండటానికి భూస్వామ్యవిధాన అవశేషాలన నిర్మూలనసూత్రంగా మార్చాలి.

ఈ భూస్వామ్యవిధాన అవశేషాలు ఏవి? వాటి సారం ఏమిటి? అనే ప్రశ్న ఉత్పన్నమౌతుంది. (ముందుకు వస్తుంది).

మొదటి స్థానంలో, రైతులు సాగుచేసే భూములను గుట్టదిపత్యంగా స్వాధీనంచేసుకోవడానికి పెద్ధ భూస్వాములకు ఉన్న హక్కు, స్వంతభూమి లేకపోవడం ఉన్నాయి. ఆ కారణంగా సాగుకొరకు భూస్వాముల నుండి భూమిని కోలులుకు తీసుకోవడమే (భూస్వామ్యవిధానంలో భూమిపై భూస్వాముల గుత్తాధిపత్యం) తమ పేదరికానికి కారణమని అత్యధిక రైతాంగం చూడలేకపోవడం జరుగుతున్నది.

రెండవ స్థానంలో అవి, కౌలును వస్తురూపంలో చెల్లించడం, ఇది రైతులు ఉత్పత్తిచేసిన పంటలో గణనీయమైన భాగంగా ఉంటుంది మరియు ఇది మెజారిటీ రైతులను దరిద్రంలోకి నెడుతుంది. (భూస్వామ్యవిధానంలో కౌలును వస్తురూపంలో చెల్లించడం బాధ్యతగా ఉంది)

మూడవ స్థానంలో అవి, మెజారిటీ రైతులను బానిసల స్థాయికి దిగజార్చే ఆదిమ రైతు పరికరరాలతో భోస్వాముల భూములలో పనిచేయడంద్వారా కౌలును చెల్లించే పద్ధతి. (భూస్వామ్యవిధానంలో వెట్టి)

చివరగా చాలామంది రైతులు విపరీతమైన అప్పులలో మునిగి, దివాలాతీసిన రైతులుగా భూస్వాముల బానిసల స్థాయికి దిగజారడం. (భూస్వామ్యవిధానంలో 'ఋణ బానిసత్వం')

భూస్వామ్యవిధానం యొక్క ఈ అవశేషాల ఉనికితో వ్యవసాయరంగంలో సంభవించిన సాంకేతిక  వెనుకబాటుతనం, మెజారిటీ ప్రజలు దారిద్ర్యంలో చిక్కుకోవడం, అంతర్గత విఫణి(మార్కెట్) కుంచించుకుపోవడం, దేశాన్ని పారిశ్రామికీకరించడం అసాధ్యంకావడం వంటి పరిణామాలు అందరికీ తెలిసిందే.

అందుచేత భూస్వామ్యవిధానాల అవశేషాలను నిర్మూలించడం, భూస్వామ్యవ్యతిరేక వ్యవసాయ విప్లవాన్ని అభివృద్ధి చెయ్యడం, భూయజమానులకు నష్టపరిహారం చెల్లించకుండా భూములను రైతులకు వ్యక్తిగత ఆస్తిగా రైతులకు పంచడం, కమ్యూనిస్టుల తక్షణ కర్తవ్యం.

భూమిని జాతీయంచెయ్యడాన్ని తాత్కాలికంగా విరమించడం, భూస్వాముల భూమిని రైతులకు వ్యక్తిగత ఆస్తిగా పంచడం, వ్యవసాయరంగ అభివృద్ధిలో సోషలిస్టు అవకాశాలను వదలుకోవడం కాదా? అనే ప్రశ్న తలెత్తుతుంది. కాదు అలా కానేకాదు.

భూస్వాముల భూములను రైతులకు పంచడంద్వారాకాకుండా ప్రత్యక్షమార్గంలో భూములను జాతీయంచెయ్యడానికి అనువుగా ఈ దిగువ సానుకూల పరిస్థితులు ఉన్నందున రష్యాలో అది సాధ్యమయ్యింది. a) భూమిపై వ్యక్తిగత ఆస్తి సూత్రం రష్యా రైతాంగంలో తగినంత ప్రాముఖ్యత పొందకపోవడమే కాక భూమియొక్క క్రమానుగత విభజన జరగడంతో రైతాంగ ఉమ్మడి ఆర్థికవ్యవస్థ రష్యాలో ఉనికిలో ఉన్నకారణంగా చాలామంది రైతులలో ఈ (వ్యక్తుగత ఆస్తి) భావన కొరవడింది; b) రైతాంగం, వారిలో ఎక్కువభాగం తమకు తాముగా 'భూమి ఎవరికీ చెందినది కాదనీ, భూమి భగవంతునిది అనీ, ఈ భూమికి చెందినఫలాలు భూమిపై శ్రమించేవారికి చెందినవనీ' భావించారు; c) రైతాంగం యొక్క నమ్మకాన్ని చూరగొన్న దేశంలోని బలమైన కార్మికుల పార్టీ, బోల్షెవిక్ లెనినిస్ట్ పార్టీ భూమిని జాతీయంచెయ్యడానికి నిలబడి, భూమిని జాతీయంచెయ్యడానికి ప్రచారం నిర్వహించింది; d) బలమైన రైతాంగపార్టీ సోషలిస్టు రివల్యూషనరీ పార్టీ దాని పెటీ బూర్జువా మరియు భూస్వామ్యలక్షణాలు ఏమైనప్పటికీ భూమిని జాతీయంచెయ్యడానికి నిలబడి, ప్రచారం కూడా చేసింది. ఇవన్నీ కూడా రష్యాలో భూమిని జాతీయంచెయ్యడానికి సానుకూల పరిస్థితులను సృష్టించాయి.

జనతా ప్రజాస్వామికదేశాల పరిస్థితి దీనికి భిన్నంగా ఉంది. ఈ సానుకూల పరిస్థితులు వాటిలో లేకపోవడమే కాదు దానికి భిన్నంగా వ్యక్తిగత ఆస్తిగా భూయాజమాన్యం అనే సూత్రం రైతాంగ జీవితంలో ఎంతలోతుగా వేళ్ళూనుకున్నదంటే భూయజమానుల ఎస్టేట్లను రైతాంగ వ్యక్తిగత ఆస్తిగా పంపిణీచెయ్యడం తప్ప మరే వ్యవసాయవిప్లవాన్నీ వారు కనీసం ఊహించనైనా ఊహించలేరు. భూమిని జాతీయం చెయ్యడమంటే తమ యాజమాన్యంలోని భూమిని రైతాంగం నుండి లాక్కొని జాతీయంచేస్తున్నారని భావించినందున భూమిని జాతీయంచయ్యాలి అనే నినాదానికి సంబంధించినంతవరకూ రైతుల వైఖరి ఉదాసీనంగానో లేదా గొప్ప అపనమ్మకంతోనో కూడుకొన్నది. అందుకుభిన్నంగా ఆదేశాలలో భూమిని జాతీయంచెయ్యడానికి, వ్యవసాయరంగంలో సోషలిస్టు అభివృద్ధికి (ప్రత్యక్షంగా) నేరుగా వెళ్ళడానికి బదులుగా భూయజమానుల భూములను పంచే చుట్టు మార్గంలో వెళ్ళాలి.

యూరపులోని జనతా ప్రజాస్వామిక దేశాలలో వ్యవసాయవిప్లవం ప్రారంభమైనప్పటినుండి ఏడు లేదా ఎనిమిది సంవత్సరాలు గడిచాయి. భూయజమానుల భూములపంపకం ఈ కాలంలో అక్కడ ఎందుకుదారితీసింది? ఇది ఏ ఫలితాలను ఇచ్చింది? వ్యవసాయకవిప్లవం రైతాంగం మధ్య భేదాభావాలను

అంతంచీయలేదని అందుకు భిన్నంగా రైతాంగాన్ని పేదరైతులు (మెజారిటీ), మధ్యతతగతి రైతులు (25-30 శాతం). ధనిక రైతులు (5-10 శాతం)గా మూడు భాగాలుగా విభజించిందనీ, ఇటీవల అది మరీ తీవ్రతరం అయ్యిందనీ మొదటగా గుర్తించాలి. ఇంకా వ్యవసాయక విప్లవంద్వారా తాము అందుకున్న భూమి ఒక్కటే తమ భౌతికపరిస్థితుల మెరుగుదలకు సరిపోదనీ, దీనికోసం వారికి పశువులు, పరికరాలు, తగిన మొత్తంలో విత్తనాలు మరియు వ్యవసాయ యంత్రాలు అవసరం పడతాయనీ పేద రైతులు అంగీకారానికి వచ్చారు. అయితే రైతులు ఈ విషయాలన్నిటిలోనూ పెద్దకొరతను ఎదుర్కొన్నారు. అందుచేత రైతులు చిన్న భూఖండాలను, వారి పరికరాలను ఒక పెద్ద విస్తీర్ణంలోని పెద్ద-స్థాయి సహకార వ్యవసాయక్షేత్రంలో కలపాలని, ట్రాక్టర్లు, నూర్పిడి యంత్రాలు, మరియు ఇతర వ్యవసాయ యంత్రాలరూపంలో ప్రభుత్వ సహకారం కావాలనే నిర్ణయానికి శ్రమజీవులైన రైతులు వచ్చారు. మరొక మాటలో చెప్పాలంటే శ్రమజీవులైన రైతులు సమష్టి వ్యవసాయ క్షేత్రాల మార్గాన్ని సోషలిస్టు అభివృద్ధిమార్గాన్ని పట్టారు.

భూమిని జాతీయంచెయ్యడానికి సంబంధించి అందుకు సిద్ధంచెయ్యడం ప్రారంభం అయ్యింది. ఆ దేశాలలో ఒక ప్రత్యేకపద్ధతిలో భూమిపై వ్యక్తిగత యాజమాన్యహక్కును పరిమితంచేస్తూ, భూములకొనుగోళ్ళనూ, అమ్మకాలనూ కష్టంచేస్తూ ప్రత్యేక చట్టాలశ్రేణిని ప్రకటించడం చేస్తున్నారు. ఆ దేశాలో భూమిని జాతీయం చేస్తున్న మార్గం ఇది.

వ్యవసాయకవిప్లవం మరియూ భూయజమానుల భూముల పంపకంద్వారా యూరపులోని జనతా ప్రజాస్వామిక దేశాలు సాధించిన ఫలితాలు అలాంటివి.

చైనా చేపడుతున్న మార్గం కూడా ఇదే.

వ్యవసాయకవిప్లవం విజయవంతమైనతరువాత ఇండోనేషియాలో కూడా ఇదే జరుగుతుందని నేను అనుకుంటున్నాను.

2. జాతీయ సంఘటన

వాస్తవానికి కమ్యూనిస్టుపార్టీ బలహీనంగా ఉంటే, కార్మికుల కర్షకుల కూటమి మరియు జాతీయ సంఘటన రెండింటి నిర్మాణాన్నీ ఏకకాలంలో నిర్మించడంలో అసమర్థమైనది అయితే ఈ రెండు సామాజిక సంస్థల మధ్య మధ్య ఏదో ఒకదాన్ని ఎంచుకోవలసి ఉంటుంది. అప్పుడు అది కార్మిక కర్షక ఐక్యసంఘటన నిర్మాణాన్ని ప్రధానకర్తవ్యంగా స్వీకరించి తన శక్తులన్నిటినీ దాని నిర్మాణానికి కేంద్రీకరించాలి. కనీ

అటువంటి పరిస్థితిని అవసరమైనదిగా పరిగణించలేము. అందుకు భిన్నంగా కావలసినది, కార్మిక కర్షక సంఘటన మరియు జాతీయ సంఘటనలు రెండింటినీ ఏకకాలంలో నిర్మించే అవకాశాన్ని పార్టీ పొందడం. ఈ సందర్భంగా గుర్తించుకోవలసిన విషయం జాతీయ సంఘటన, అంతర్గత ప్రగతినిరోధకులపైన పోరాటానికే కాదు, విదేశీ ప్రమాదానికి వ్యతిరేకంగా కూడా విజయవంతమైన పోరాటానికి ఖచ్చితంగా అవసరం, మరియు ముఖ్యమైనది.

అందువలన నా సలహా ఇదీ: విప్లవకరమైన వ్యవసాయ కార్యక్రమం ద్వారా కార్మిక కర్షక సంఘటన నిర్మిస్తూనే, మీరు అదేసమయంలో ఈ ఐక్యసంఘటనలో కమ్యూనిస్టుపార్టీ కీలకపాత్ర పోషించడానికి వీలుగా జాతీయ ఐక్యసంఘటనను అభివృద్ధిచెయ్యడానికి మరియు బలోపేతం చెయ్యడానికి చర్యలు చేపట్టాలి.

3. మిగిలిన వాటిపై వ్యాఖ్యలను మీ లేఖలో కోరలేదు.

కమ్యూనిస్టు అభివందనాలతో

J. స్టాలిన్

*****

# Letter to Comrade D.N. Aidit on the Question of the Survivals of Feudalism and the National Front

(February 16, 1953)

J.V. Stalin

## Introduction

*This letter is a part of the lengthy exchanges between Stalin and D.N. Aidit in relation to the rewriting of the party programme of the Communist Party of Indonesia. (1) Stalin explained the retention of the colonial status of Indonesia after the departure of the Dutch in 1949 so that the country remained a colony of the Netherlands. In the letter below Stalin expatiated on the features of the feudal survivals in Indonesia. These observations have a value for the contemporary semi-colonial and dependent countries including India. Stalin emphasised the necessity of maintaining a distinction between asserting the existence of feudal survivals/semi-feudalism in a country and maintaining that feudalism still existed as a whole. This has an importance for the discussions in India. But it is also of importance to note that in India each modification of the survivals of feudalism (the Permanent Settlement of 1793, the defeat of Mughal landlordism in 1857, the land reforms of the 1950s) have been projected by the reformist left as the termination of the feudal survivals and the victory of capitalism in the rural sector. Stalin's references to the monopoly of land possession under semi-feudalism is also of particular value to India where the 'land reforms' of the 1950s preserved a situation where the top 15% of the landowners hold the same percentage of land as prior to the 'reforms' even though the composition of this 15% has changed: thereby preserving the remnants of feudalism in the countryside. Similarly in the rural relations India experiences the widespread payment of rent in kind to the landlord through sharecropping; the payment to the landlord of labour rent in the form of begar; the peasant, moreover, is subjected to extensive debt slavery as outlined by Stalin. India additionally suffers from the extensive survivals of the pre-feudal caste system as well as the remnants of tribalism. The letter of Stalin confirms the actuality of the extensive survivals of feudalism in contemporary India.*

**Vijay Singh**

Reference: 1. revolutionarydemocracy.org/archive/cpindonesia.htm

**To Comrade D.N. Aidit**

I have received your letter of January 13, 1953. I did not intend to reply to you, as I thought that it was possible to put this off until our next meeting. But later I learnt that your comrades were expecting an answer. Therefore I have decided to reply without waiting until we meet.

## 1. The Peasant Question.

It is a welcome fact that there are no longer any disagreements between us on the peasant question. But I think that there should not only be no disagreements between us, but no misunderstandings at all on this question. I have in mind one passage in your letter, which says; “we will make the work among the peasants, that is, the abolishment of feudalism as our main work.” This sentence may give rise to misunderstanding, since people may think that in Indonesia there exists full, 100 per cent, feudalism; which, of course, is incorrect. During our talk, I already said that there is not, and cannot be, 100 per cent feudalism in Indonesia, just as there was not in Russia before the October Revolution in 1917, just as there was not in China or other People’s Democracies before the beginning of the anti-feudal revolution.

It may be asked, to what extent did feudalism actually exist then in those countries and what exists now in Indonesia? There was, of course, not 100 per cent feudalism there, but there were important and onerous survivals of feudalism. The Russian Communists spoke of the survivals of feudalism when they roused the peasants against the landlords in 1917. The survivals of feudalism were also mentioned during the carrying out of the “agrarian reform”. I think that the same thing is taking place in Indonesia, therefore, in drafting the programme, the formula about the abolition of feudalism should be replaced by the formula about the abolition of the survivals of feudalism, as being more exact.

Of course, in some articles and letters the formula of the abolition of feudalism is sometimes used and this does not always arouse objection. When, however, it is a question of drafting a programme, it is necessary to be quite exact and precisely for this reason preference should be given to the formula about the abolition of the survivals of feudalism.

The question arises: what are these survivals of feudalism, what is their essence?

They are, in the first place, the actually existing right of the big landowners to monopoly possession of the land cultivated by the peasants,the majority of the peasants being unable in view of their poverty — to own land and therefore being compelled to rent land from the landowners on any terms (“monopoly right” of the landowners to the land under feudalism).

They are, in the second place, payment to the landlords of rent in kind, which constitutes a considerable proportion of the peasant harvest and which leads to the impoverishment of the majority of the peasants (“obligation of payment in kind” under feudalism).

They are, in the third place, the system of rent in the form of labour on the landlords' estates, carried out with the aid of primitive peasant equipment, which puts the majority of the peasants in the position of serfs (*"Corvée"* under feudalism).

They are, finally, a dense network of debts, enmeshing the majority of the peasants, making them insolvent debtors and putting them in the position of slaves in relation to the land-owners ("debt slavery" under feudalism).

The consequences of all these survivals of feudalism are well-known: technical backwardness of agriculture, impoverishment of the majority of the peasants, contraction of the internal market, impossibility of industrialising the country.

Hence, the immediate task of the Communists is to eliminate the survivals of feudalism, to develop the anti-feudal agrarian revolution, to transfer without compensation the landowners' land to the peasants as their private property.

The question arises: does not temporarily renouncing the nationalisation of the land and the division of the landowners' lands among the peasants as their private property mean renouncing socialist prospects in the development of agriculture? No, it does not.

In Russia it was possible and necessary to proceed to the nationalisation of the land by a direct route and not through the division of the landowners' lands, since favourable conditions for this existed there, viz: a) the principle of private property in land did not obtain due popularity and was even undermined among the majority of the peasants owing to the presence in Russia of the peasant commune with its periodical re-divisions of land; b) the peasants themselves, the majority of them, considered that "the land belongs to no one, the land belongs to God, but the fruits of the earth should belong to those who labour on the land"; c) the strongest workers' party in the country, the Bolshevik Leninist Party, which enjoyed confidence among the peasants, stood for nationalisation, conducted propaganda for nationalisation of the land; d) the strongest peasants' party in the country, the Socialist-Revolutionary Party, in spite of its petty-bourgeois and kulak nature, also stood for nationalisation, and conducted propaganda for nationalisation of the land. All this created a favourable situation for carrying out nationalisation of the land in Russia.

The situation was different in the People's Democracies. These favourable conditions not only did not exist there, but, on the contrary, the principle of private property in land became so rooted in the life of the peasants that they did not conceive of the agrarian revolution in any other form than that of the division of the landowners' estates into private property. As regards the slogan of nationalisation of the land, the peasants' attitude to it was one either of indifference or of great distrust, because they believed that nationalisation of the land means an attempt to take away from the peasant owners the land that they owned. Consequently, it was necessary in those countries to proceed to the nationalisation of the land and to socialist prospects in the development of agriculture, not directly but in a round-about way — through the division of the landowners' lands.

Seven or eight years have passed since the agrarian revolution in the People's Democracies of Europe. What did the division of the landowners' lands lead to there

in this period, what results did it produce? It should be noted first of all that the agrarian revolution did not put a stop to the differentiation of the peasantry there, but, on the contrary, has intensified it recently, by dividing the peasantry into three groups the poor peasants (the majority), middle peasants (25-30 per cent), kulaks (5-10 per cent). Further, the poor peasants became convinced that the land alone, which they received as a result of the agrarian revolution, was insufficient for any considerable improvement of their material position, that for this they needed also livestock and equipment, sufficient quantities of seeds and agricultural machinery. The peasants, however, experienced a great lack of all these things. Hence the working peasants came to the conclusion that it was necessary to combine the small land holdings of the peasants and their equipment in a single large-scale co-operative farm on a large area of land and to require the assistance of the state in the form of tractors, combines and other agricultural machinery. In other words, the working peasants in those countries took the path of collective farms, the path of socialist development.

As regards nationalisation of the land it is being prepared and beginning to he carried out in those countries in a rather peculiar way, namely, by promulgating a series of separate laws restricting the right to private ownership of land and making difficult or even altogether prohibiting the sale and purchase of land. This is the path towards nationalisation of the land.

Such are the results of the agrarian revolution and the division of the landowners' lands in the People's Democracies of Europe.

It is this path that China is taking too.

I think that the same thing will happen in Indonesia after the victory of the agrarian revolution there.

## 2. The National Front.

Of course, if the Communist Party is so weak that it is incapable of simultaneously taking up both the organisation of an alliance of the workers and peasants and of the creation of a national front then it will have to choose between these two social undertakings and concentrate its forces on the organisation of an alliance of the workers and peasants as the more important task. But such a contingency cannot be considered in any way desirable. It would be desirable, on the contrary, for the Party to gain the possibility of building simultaneously both the alliance of the workers and peasants and the National Front. In this connection it should be borne in mind that the National Front is certainly essential and important for a successful struggle not only against the internal reaction but also against the foreign menace.

Hence my advice is: in organising the alliance of the workers and peasants on the basis of a revolutionary agrarian programme you should take up at the same time the improvement and strengthening of the united National Front so that the Communist Party will acquire in time a leading position within this front.

3. For the rest, your letter does not call for any comment.

With Communist greetings,

J. Stalin

February 16, 1953

Original typed text in English.

**RGASPI F. 558, Op. 11, D. 316, LL. 26-31.**

Click here to return to the September 2017 index.